COMMUNIST PARTY OF INDIA (MARXIST)
ANDHRA PRADESH COMMITTEE
H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
తేదీ : జూలై 20, 2016.

**మాయావతిపై బిజేపి అనుచిత వ్యాఖ్యలను ఖండించండి.**

**- సి.పి.ఎం**

బిజేపి ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దయాశంకర్‌సింగ్ బిఎస్‌పి పార్టీ అధినేత కుమారి మాయావతిపై అసభ్యకర వ్యాఖ్యలు చేయడాన్ని భారతకమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) ఆంధ్రప్రదేశ్ కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. ఈ వ్యాఖ్యలను ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని సిపియం డిమాండ్ చేస్తున్నది.

కేంద్రంలో నరేంద్రమోడీ అధికారం చేపట్టిన అనంతరం మత ఉన్మాదచర్యలు, అగ్రకుల దురహంకార చర్యలు పెచ్చుమీరిపోయాయి. దాంట్లో భాగంగానే దళితురాలైన ఒక మహిళ, మాజీ ముఖ్యమంత్రి పట్ల బిజేపి నాయకత్వం నీచంగా మాట్లాడుతున్నది. బిజేపి అగ్రకుల ఆదిపత్య భావజాలానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనం. దళితులపట్ల, మహిళల పట్ల బిజేపికి ఎటువంటి దృష్టి వున్నదో ఈ ఘటన తేటతెల్లం చేస్తున్నది. ఒక రాజకీయ పార్టీలో అధినేతగా వుంటూ ఉత్తప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా పనిచేసినటువంటి ఒక దళిత మహిళను వ్యభిచారితో పోల్చడం బిజేపి రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనం. ఈ ఘటనను ప్రజాతంత్రవాదులందరూ ఖండించాలని, సిపియం విజ్ఞప్తి చేస్తున్నది. బిజేపి చర్యలకు నిరసన తెలపవలసిందిగా సిపియం కోరుతోంది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి